ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
మంగళవారం 26 మే 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# వేములవాడలో కల్వకుంట్ల హిమాన్షు సందడి



వేములవాడ,మే,25:ప్రజాజ్యోతి.ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం భీమేశ్వరాలయంలో సోమవారం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మనుమడు, కేటీఆర్ తనయుడు హిమాన్షు తన స్నేహితులతో కలిసి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా సంప్రదాయ ప్రకారం హిమాన్షు



## నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు

# అక్రిడేషన్లు ఇవ్వాలి

**కలెక్టరేట్ ఎదుట జేఎస్ఎస్ నిరసన**

**అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం**

**...అక్రిడేషన్ కమిటీ ఏకగ్రీవ తీర్మానాన్ని పక్కనపెట్టడంతో నిజమైన జర్నలిస్టులకు అన్యాయం బందెల రాజశేఖర్**

పెద్దపల్లి ప్రతినిధి, మే 25 ప్రజా జ్యోతి; జిల్లాలో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జేఎస్ఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ కమిటీ సభ్యుల ఏకగ్రీవ తీర్మానాన్ని పక్కనపెట్టి జిల్లా కలెక్టర్ సొంత పరిశీలన పేరిట కొంతమంది జర్నలిస్టుల దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం వల్ల అర్హులైన జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జేఎస్ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అడిషనల్ కలెక్టర్

# ఎడ్యుకేషన్ హబ్ గా చొప్పదండి నియోజకవర్గం

- చొప్పదండిలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్.
- రామడుగులో అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్
- గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

–ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర మే 25: (ప్రజా జ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. సోమవారం గంగాధర లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు మంజూరు చేసిన సందర్భంగా గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో ముఖ్యమ



# యూత్ కాంగ్రెస్ వినూత్న నిరసన

కరీంనగర్ కలెక్టరేట్,మే 25 (ప్రజాజ్యోతి ) పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్‌లోని ఇందిరా చౌక్ వద్ద వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో



# పచ్చిరొట్ట సాగుతో భూసారం పెంపు

**రైతులకు జీలుగ విత్తనాల పంపిణీ**

**రైతులకు నష్టం జరగనివ్వను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణరావు**



# రైతులకు అందుబాటులో జీలుగు విత్తనాలు

**– మాజీ దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు సూచనలు**



**ఇల్లంతకుంట మే 25 (ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండల పరిధిలో రైతులకు 50 శాతం సబ్సిడీపై జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు. అవసరమున్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.జీలుగు విత్తనాల ఒక బస్తా మొత్తం ధర రూ.4,905 కాగా, ప్రభుత్వ సబ్సిడీ అనంతరం రైతులకు రూ.2,452.50కే అందజేస్తున్నట్లు తెలిపారు. ఒక్క బస్తా 30 కిలోల బరువుతో ఉండి దాదాపు రెండున్నర ఎకరాల భూమికి సరిపోతుందని చెప్పారు.వరిపొలంలో నాటు వేసే ముందు జీలుగు విత్తనాలను చల్లి, అవి పెరిగిన తర్వాత దున్ని నాటు వేస్తే పచ్చిరొట్ట ఎరువులా పనిచేసి భూమి సారాన్ని పెంచడంతో పాటు వరి దిగుబడి అధికంగా వస్తుందని వివరించారు.మండలంలోని డీసీఎంఎస్ కాంప్లెక్స్ ద్వారా లక్ష్మన్నపల్లి గ్రామంలో 200 బస్తాలు, రాచపల్లిలో 200, మల్యాలలో 133, సిరిసేడులో 200 బస్తాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మొత్తం దాదాపు 930 బస్తాలను రైతులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.జీలుగు విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీతో సంబంధిత కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. రైతులకు విత్తనాల సరఫరాలో వ్యవసాయ అధికారులు పూర్తిగా నిమగ్నమై పనిచేస్తున్నారని తెలిపారు. రైతులకు ఏవైనా అవసరాలు ఉంటే సంబంధిత వ్యవసాయ శాఖ ఏఓ, ఏఈఓలను సంప్రదించాలని సూచించారు.

# ఎడ్యుకేషన్ హబ్ గా చొప్పదండి నియోజకవర్గం

- చొప్పదండిలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్.
- రామడుగులో అడ్వాన్సుడ్ ట్రైనింగ్ సెంటర్.
- గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

–ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




**గంగాధర మే 25: (ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. సోమవారం గంగాధర లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు మంజూరు చేసిన సందర్భంగా గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగాధర మండలం తోపాటు చుట్టుపక్కలాల మండల పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే సదుద్దేశంతో తెలంగాణ మొదటి శాసనసభ సమావేశాల్లోనే చొప్పదండి నియోజకవర్గం వర్గానికి డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. తమ అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొప్పదండి నియోజకవర్గం వర్గానికి డిగ్రీ కళాశాలను మంజూరు చేసినట్టు తెలిపారు. రాజకీయాలకతీతంగా చొప్పదండి నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్ తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా చొప్పదండిలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల, రామడుగులో అడ్వాన్సుడ్ ట్రైనింగ్ సెంటర్, గంగాధర లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. మిగతా మండలాల్లో కూడా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రజలు సహకరించాలని కోరారు. గంగాధర మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చొప్పదండి నియోజకవర్గం ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, బోయినపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పురుమల్ల మనోహర్,ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,సువిన్ యాదవ్,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యుడు సత్తు కనుకయ్య, సర్పంచులు వేముల భాస్కర్, రామిడి రాజిరెడ్డి, బారాజు ప్రభాకర్ రెడ్డి, రాచమల్ల రవి,బాసవేణి శ్రీనివాస్,దాసరి శంకరయ్య, చందం ఆంజనేయులు, బిర్లా ఆనందం,కాంగ్రెస్ నాయకులు గోగురి మహిపాల్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్,పడాల రాజన్న, కర్ర విద్యా సాగర్ రెడ్డి, మంత్రి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో కల్వకుంట్ల హిమాన్షు సందడి

**వేములవాడ,మే.25:ప్రజాజ్యోతి.**ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం భీమేశ్వరాలయంలో సోమవారం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మనుమడు, కేటీఆర్ తనయుడు హిమాన్షు తన స్నేహితులతో కలిసి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా సంప్రదాయ ప్రకారం హిమాన్షు కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం గర్భాలయంలో స్వామివారికి అభిషేకం, విశేష పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచనం అందించగా, దేవస్థాన ఈఓ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. హిమాన్షు రాకతో ఆలయ ప్రాంగణం ఒక్కసారిగా సందడిగా మారింది. ఆయనను చూసేందుకు, సెల్ఫీలు తీసుకునేందుకు యువత, అభిమానులు పోటీపడ్డారు.




# జాతర ఏర్పాట్లను పరిశీలించిన సిరిసిల్ల రూరల్ సి ఐ



**ఇల్లంతకుంట మే 25(ప్రజజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంత కుంట మండలంలోని కందికట్కూర్ గ్రామం లోని కందివారి ఆడబిడ్డ రేణుక ఎల్లమ్మ మహా జాతర ఈ నెల 27 28 తేదీలలో ఉండగా సోమవారం నాడు సిరిసిల్ల రూరల్ సి ఐ నాగేశ్వర్ రావు స్థానిక ఎస్ ఐ అశోక్ తో కలిసి అమ్మవారిని దర్శించు కున్నారు ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ జాతరలో బండ్లు తిరిగే సందర్భంలో డ్రైవర్లు మద్యం సేవించి ట్రాక్టర్లు నడపరాదని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తామని తెలిపారు భక్తుల ందరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరారు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడినచో వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ అశోక్ టెంపుల్ నిర్వాహకులు కంది రాజిరెడ్డి కంది శ్రీనివాస్ రెడ్డి కంది లింగ రెడ్డి గుర్రం వెంకట్రామిరెడ్డి గుర్రం లక్ష్మారెడ్డి కంది బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## 11 కెవి విద్యుత్ వైర్లను సరిచేసిన విద్యుత్ సిబ్బంది



**గంభీరావుపేట మే 25 ( ప్రజా జ్యోతి);** గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలో ఆదివారం రోజు జరిగిన విద్యుత్ 11, కె.వి లూజ్ వైర్ల వలన ఒక దానికి ఒకటి తగిలి మంటలు చెలరేగడంతో రైతుల పొలాలలోని పశుగ్రాసం మరియు స్టార్టర్లు డబ్బలు, వైర్లు, పైపులు పూర్తిగా దగ్ధమవడంతో అధికారులు సోమవారం స్పందించి 11 కె.వి లూజ్ వైర్లను ఎత్తుగా ఉండే విద్యుత్ స్తంభాలను వేయించి లైన్లను సరి చేశారు. మునుముందు ఇలాంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని, ఏడిఈ శ్రీనివాస్ రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఆనంద్ కుమార్ ఎల్ ఐ సత్యం, లింగం రాజు తో పాటురైతులు పాల్గొనడం జరిగింది ఆదివారం జరిగిన సంఘటన స్పందించిన ఏడి ఈ శ్రీనివాస్ కు రైతులు ధన్యవాదాలు తెలిపారు.

# వేములవాడలోగుర్తుతెలియనిమహిళ మృతదేహంలభ్యం



**వేములవాడ,మే,25 :ప్రజాజ్యోతి** .వేములవాడ పట్టణంలోని తిప్పా పూర్ బస్ స్టాండ్ సమీపంలో గుర్తు తెలియని మహిళ మృత ́దే హం లభ్యమైంది. మృతురాలి వయస్సు సుమారు 25 నుండి 30 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. తీవ్రమైన ఎండల కారణంగానే ఆమె మృతి చెంది ఉండవచ్చని ప్రాథమిక విచారణలో భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న వేములవాడ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలి వివరాలు తెలిసిన వారు లేదా ఆమెను గుర్తించిన వారు వేముల వాడ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ను 8712656413 నంబ ర్లో సంప్రదించాలని కోరారు.

# యువతి అదృశ్యం కేసు నమోదు.



కోనరావుపేట, మే.25(ప్రజా జ్యోతి) మండలంలోని బావుసాయిపేట గ్రామానికి చెందిన భవాని, ముది రాజ్ కులానికి చెందిన యువతి ఈనెల 23 ఉదయం 6 గంటల నుండి కనబడకుండా పోయిం దని ఆమె తండ్రి తెలిసిన బంధు వులందరికీ కూడా సమాచారం అందించగా ఎక్కడ కూడా ఆచూకీ లభించకపోవడంతో భవాని తండ్రి హనుమంతు, తన కూతురు అదృశ్యంపై కొనరావుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆమె ఆచూకీ ఎవరికైనా తెలిసినా కనిపించినా కోనరావుపేట పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## బుక్స్ పంపిణీచేసిన 26వార్డ్ కౌన్సిలర్ అమర్శ లక్ష్మిరాజం



వేములవాడ,మే,25:ప్రజాజ్యోతి.వేములవాడపట్టణంలోనిసోమవారం రోజున 26వార్డ్ కౌన్సిలర్ అమర్శ లక్ష్మిరాజం బీజేపీ జిల్లా రైతుమోర్చాఅధ్యక్షులుమామిండ్ల లక్ష్మి రాజం వేములవాడ ప్రభుత్వ పాఠశాలలో గత కొద్దిరోజులు గా జరుగుతున్న సమ్మర్ క్యాంపు ముగింపు ఉత్సవంలో భాగంగా 9వ తరగతి కంప్లీట్ చేసుకుని ప దవతరగతికి అడుగుపెడుతున్న విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడంజరిగింది ఈకార్యక్రమంలోపాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులుపాల్గొనడం జరిగింది

## సి.ఈ.ఐ.ఆర్ టెక్నాలజీతో పోయిన ఫోన్ల గుర్తింపు

కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి



కరీంనగర్ క్రైం,మే 25,ప్రజాజ్యోతి: ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకు న్నట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే, సి.ఈ.ఐ.ఆర్ టెక్నాలజీ సహాయంతో వాటిని సులభంగా గుర్తించి తిరిగి అప్పగించే అవకాశం ఎక్కువగా ఉంటుందని కరీం నగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ బొమ్మకల్ ప్రాంతానికి చెందిన భావండ్ల మౌనిక తన ఒపో సెల్ ఫోన్‌ను అనుకోకుండా పోగొట్టుకోవడంతో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన సి.ఈ.ఐ.ఆర్ టెక్నాలజీ సహాయంతో సెల్ ఫోన్ లొకేషన్‌ను వరంగల్ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు.అనంతరం టెక్ టీం చాకచక్యంగా వ్యవహరించి సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు.రికవరీ చేసిన సెల్ ఫోన్‌ను ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి సోమవారం బాధితురాలు భావండ్ల మౌనికకు అందజేశారు.సెల్ ఫోన్ ట్రేసింగ్‌లో ప్రత్యేక కృషి చేసిన టెక్ టీం కానిస్టేబుళ్లు చిట్యాల రాంసాయి,బానోత్ రేనాలను సిఐ అభినందించారు.

# పరస్పర విమర్శలతో రైతుల సమస్యలు పక్కదారి పట్టిస్తున్నారు

**-మక్కా వడ్ల కొనుగోళ్లు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్**

**-ఈ నెల 27న పెద్దపల్లిలో 'రైతు గోస**

**- బీజేపీ భరోసా' బస్సు యాత్ర**



పెద్దపల్లి ప్రతినిధి, మే 25 ప్రజా జ్యోతి:రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను, పరస్పర విమర్శలతో అధికార, ప్రతిపక్ష పార్టీ ప్రజాప్రతినిధులు పక్కదోవ పట్టిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఎమ్మెల్యే విజయరమణరావు, మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా పరస్పరం విమర్శలు చేసుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆధ్వర్యంలో "రైతు గోస -- బీజేపీ భరోసా" బస్సు యాత్ర ఈ నెల 27న పెద్దపల్లి జిల్లాలో కొనసాగనుందని తెలిపారు. ఈ యాత్ర కాటారం, మంథని, పెద్దపల్లి ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా సోమవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన బీజేపీ నాయకులు, అక్కడ వడ్లు మరియు మక్కా కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించారు. రైతులకు బీజేపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం, అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సదుపాయాలు కూడా కల్పించలేదని, గన్నీ సంచులు, తాడులు, హమాలీలు అందుబాటులో లేరని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించిన తర్వాత నాణ్యత పేరుతో తిరస్కరిస్తున్నారని, దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపించిన బీజేపీ నేతలు, ప్రస్తుత ఎమ్మెల్యే విజయరమణరావు పాలనలో కూడా కమిషన్లు, మైనింగ్ మాఫియా, బ్లాక్‌మెయిల్ రాజకీయాలు పెరిగాయని విమర్శించారు. ఇద్దరు నేతలు ప్రజా సమస్యలను పరిష్కరించకుండా పరస్పరం సవాళ్లు విసురుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మధ్య సిండికేట్ రాజకీయాలు నడుస్తున్నాయని, మిల్లర్లతో కుమ్మక్కై రైతుల కష్టార్జితాన్ని దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో రానున్న రోజుల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని, అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సౌదరి మహేందర్, జిల్లా కార్యదర్శి శివంగారి సతీష్, పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆముదాల పల్లి పోచమ్మకు భక్తిశ్రద్ధలతో బోనాలు పోటెత్తిన భక్తజనం

శంకరపట్నం:మే 25( ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో ఆముదాల పల్లి గ్రామంలో పోచమ్మ తల్లికి ఆదివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే మహిళలు కొత్త కుండల్లో బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాల మధ్య ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి బోనాలు సమర్పించి, వేపమండలతో మొక్కులు తీర్చుకున్నారు.గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, పాడి పశువులు వృద్ధి చెందాలని, గ్రామస్తులకు ఎలాంటి రోగాలు రాకుండా చల్లగా చూడాలని భక్తులు అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో



గౌడ సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు మరియు గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి మొగిలి పండుగ ఏర్పాట్లు ప్రశాంతంగా జరుపుకున్నారు

# మల్లాపూర్, మాన్వాడ, కొత్తపేట గ్రామాల్లో కాంగ్రెస్ నూతన మండల అధ్యక్షుడు సువీన్ యాదవ్‌కు సన్మానం

బోయినిపల్లి,మే25 (ప్రజా జ్యోతి): బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొమ్మనబోయిన సువీన్ యాదవ్ కి మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానం చేశారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆశీస్సులతో బాధ్యతలు చేపట్టిన సువీన్ యాదవ్ మొదటిసారి మండల ఈ సందర్భంగా ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమాల్లో రామిడి శ్రీనివాస్, కార్పొరేటర్ నర్సింగం పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉన్నత విద్యావంతు డు, నిబద్ధత కలిగిన యువ నాయకుడు సువీన్ యాదవ్ నేతృత్వంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం సువీన్ యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో



బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి, ఎమ్మెల్యే కి, నిరంతరం అండగా నిలుస్తున్న కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకుంటూ మండల అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తానని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఆయా గ్రామాల ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇవ్వాలి

## కలెక్టరేట్ ఎదుట జేఎస్ఎస్ నిరసన

## అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం

## ...అక్రిడేషన్ కమిటీ ఏకగ్రీవ తీర్మానాన్ని పక్కనపెట్టడంతో నిజమైన జర్నలిస్టులకు అన్యాయం

## ... బందెల రాజశేఖర్



**పెద్దపల్లి ప్రతినిధి, మే 25 ప్రజా జ్యోతి:** జిల్లాలో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జేఎస్ఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ కమిటీ సభ్యుల ఏకగ్రీవ తీర్మానాన్ని పక్కనపెట్టి జిల్లా కలెక్టర్ సొంత పరిశీలన పేరిట కొంతమంది జర్నలిస్టుల దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం వల్ల అర్హులైన జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జేఎస్ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అడిషనల్ కలెక్టర్ ఆ వినతిపత్రాన్ని డీపీఆర్వోకు ఫార్వర్డ్ చేశారు. ఈ సందర్భంగా బందెల రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి రాష్ట్రంలోని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. అయితే పెద్దపల్లి జిల్లాలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉందన్నారు. జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు అన్ని పత్రికలకు చెందిన 187 మంది జర్నలిస్టులను గుర్తించి ఏకగ్రీవంగా తీర్మానం చేసి సంతకాలతో కూడిన జాబితాను జిల్లా కలెక్టర్‌కు అందజేశారని తెలిపారు. కానీ జిల్లా కలెక్టర్ తన సొంత పరిశీలన పేరిట కొంతమంది ఇతర ఉపాధుల్లో ఉన్నారని, కొన్ని పత్రికలకు సర్క్యులేషన్ లేదని, మరికొందరు విలేకరులు కారనే కారణాలు చూపుతూ 34 మంది జర్నలిస్టుల దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచారని ఆరోపించారు. ఇందులో నిజమైన వర్కింగ్ జర్నలిస్టులు కూడా ఉండటంతో వారికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఇదే విషయాన్ని అక్రిడేషన్ కమిటీ సభ్యులకు తెలియజేయకుండా ఇన్‌చార్జి డీపీఆర్వో నేరుగా సమాచార శాఖ కమిషనర్‌కు పంపించి కేవలం 138 మందికే అక్రిడేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. ఇక అక్రిడేషన్ పొందిన వారిలో కొందరు నేర ప్రవృత్తి కలిగిన వారు, ఇతర ఉద్యోగాలు చేస్తున్న వారు, రాజకీయ నేపథ్యం కలిగిన పత్రిక యజమానులు ఉన్నారని ఆరోపించారు. ఈ అంశంపై త్వరలోనే రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సమాచార శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు.

జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా స్పందించి అనర్హులను గుర్తించి వారి అక్రిడేషన్లు రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు ఈ నెలలోపే అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

**నిజమైన జర్నలిస్టులకు అన్యాయం**

**...వెన్నంపల్లి శ్రీనివాస్**

జేఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ప్రతి అక్రిడేషన్ ప్రక్రియలో నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో డీలర్లు, వ్యాపారస్తులు, ప్రభుత్వ ఉద్యోగులకు కూడా అక్రిడేషన్లు ఇచ్చిన ఘటనలు ఉన్నాయని, వారిని గుర్తించి తొలగించాలని డిమాండ్ చేశారు. 24 గంటలు ప్రజల్లో ఉంటూ వార్తలు సేకరిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న చిన్న, పెద్ద పత్రికల జర్నలిస్టుల మధ్య తేడా లేకుండా నిజమైన వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. చిన్న పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులకు అన్యాయం జరగకుండా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జేఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శులు కన్నూరి రాజు, వడ్నాల లత, జాతీయ కమిటీ సభ్యుడు సభ్యత్వం లక్ష్మణ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంథని రఘు, జిల్లా ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి అనిల్, జిల్లా కోశాధికారి ఓమేష్ పాల్గొన్నారు. సుమన్ టీవీ కరస్పాండెంట్, జేఎస్ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు లావణ్య రెడ్డి జిల్లా కమిటీకి మద్దతుగా హాజరయ్యారు.

# మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన బీఆర్ ఎస్ నేత ముడుపు మల్లారెడ్డి



**బోయినిపల్లి,మే 25 (ప్రజా జ్యోతి):** బోయినిపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీలోకి కోరెం గ్రామానికి చెందిన ప్రముఖ బీఆర్ ఎస్ నాయకుడు ముడుపు మల్లారెడ్డి సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చొప్పదండి శాసన సభ్యులు మరియు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం సమక్షంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మల్లారెడ్డికి పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొమ్మనబోయిన సువీన్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రమణ రెడ్డి, అలాగే ముఖ్య నాయకులు అజయ్, మరియు పులి హన్మాండ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జరుగుతున్న ప్రగతి పనులకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ వైపు వస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ముస్కు మల్లారెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే నాయకత్వంలో, మండల అధ్యక్షుల సహకారంతో కోరెం గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమంగా నల్లని మట్టిని తరలిస్తే ఊరుకునేది లేదు

## -బిజెపి మండల అధ్యక్షులు ఎండపల్లి పరశురామ్



**బోయినిపల్లి,మే 25 (ప్రజా జ్యోతి):** బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ గ్రామ పరిధిలో గల పెద్ద చెరువులో జరుగుతున్న నల్లమట్టి తవ్వకం మరియు రవాణాపై భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎడపల్లి పరశు రామ్ నాయకత్వంలో చెరువుని పరిశీలన నిర్వహించడం జరిగి ంది. ఈ సందర్భంగా ప్రభుత్వం మంజూరు చేసిన అనుమతులకు విరుద్ధంగా అధిక మొత్తంలో నల్లమట్టి తరలింపు జరుగుతున్నట్లు గుర్తించబడింది. అలాగే అనుమతించిన లోతు కంటే ఎక్కువ లోతులో మట్టి తవ్వకాలు చేపడుతున్నట్లు గమనించడం జరిగింది. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వాహనాల స్థానంలో ఇతర వాహనాలను మట్టి రవాణాకు వినియోగిస్తున్నట్లు కూడా గుర్తించ బడింది. పరిశీలనకు వెళ్లిన సమయంలో అనుమానాస్పదంగా కొన్ని వాహనాలు హడావిడిగా అక్కడి నుండి వెళ్లిపోవడం మరిన్ని అనుమానాలకు తావిచ్చింది. దీనిపై వెంటనే సంబంధిత పై అధికారులకు మరియు పోలీస్ శాఖకు సమాచారం అందజేసి, సంబం ధిత కాంట్రాక్టర్‌తో పాటు అక్రమ రవాణాలో పాల్గొన్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ప్రజలకు ఉపయోగపడాల్సిన నల్లమట్టిని అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే చర్యలను భారతీయ జనతా పార్టీ సహించదని, వెంటనే అక్రమాలను అరికట్టకపోతే ప్రజల తరపున పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శులు మెరుపుల గంగాధర్ గౌడ్ ,రాజేంద్రప్రసాద్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జువ్వెంతుల శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు కొండం శ్రీనివాస్ రెడ్డి, పెంచాల మహేష్ ,మండల సోషల్ మీడియా కన్వీనర్ భాస్కర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు అనిల్, బిజెపి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయాలని ధర్నా

## – మద్దతు తెలిపిన బిజెపి నాయకులు



**తంగళ్ళపల్లి మే 25 (ప్రజా జ్యోతి)** తంగళ్ళపల్లి మండలం సారంపెల్లి గ్రామంలో రైతులు ధాన్యం కొనుగోలు చేయాలంటూ ఆంద ోళన చేపట్టారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన వడ్లను అధిక ా రులు వెంటనే కొనుగోలు చేయకపోవడంతో ఆగ్రహించిన రైతులు సిరిసిల్ల--సిద్ధిపేట ప్రధాన రహదారిపై బైఠాయించి నిరస న తెలిపారు. ధాన్యం కొనుగోలులో జాప్యం కారణంగా తీవ్ర ఇబ్బ ందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోయారు. వర్షాలు పడే అవకాశం ఉండటంతో కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న వడ్లు తడిసిపోతాయనే ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేసి తరలించాలని డిమాండ్ చేశారు. రైతుల ఆందోళనకు బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. వెంటనే వడ్లు తరలించకపోతే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇంటి ముందు వడ్లు పోసి నిరసన చేపడతామని రైతులు హెచ్చరించారు. రైతుల సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుంది

-ప్రధానోపాధ్యాయులు బన్నాజీ



**వేములవాడ,మే,25:ప్రజాజ్యోతి.**పి ఎం శ్రీ జెడ్పి హెచ్ఎస్ గర్ల్స్ వేములవాడ పాఠశాలలో సోమవారం సమ్మర్ క్యాంప్ ముగింపు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బన్నాజీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల సౌకర్యాలు అందుతున్నాయని తెలిపారు.విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలంటే మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని, అందుకోసం చదువుతో పాటు ఆటలు, యోగా, వ్యాయామం, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలని సూచించారు. వేసవి కాలంలో విద్యార్థులు కొత్త విషయాలు నేర్చుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సమ్మర్ క్యాంప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు కర్రసాము, నాంచాక్, యోగా మరియు శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు చేసి ఆకట్టుకున్నారు.కార్యక్రమంలో ఏపీసి చైర్పర్సన్ అఖిల, ఉపాధ్యాయులు బోజ్జ కృష్ణ, మ్యాదారం హరికృష్ణ, బాలరాజు, యాదగిరి, సరిత, ఇన్స్ట్రక్టర్లు సుధారాణి, దివ్య, సాయి సుమ మరియు వంద మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం ఇంకెన్నాళ్లకు నిర్వహిస్తారు..

### ప్రజా సమస్యలపై అధికారులను ప్రశ్నించిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి



**ముత్తారం,మే 25 (ప్రజా జ్యోతి)** మండలంలోని గ్రామాలలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ మండల సర్వసభ్య సమావేశాన్ని ఎందుకు నిర్వహించడం లేదని అధికారులను ముత్తారం బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి ప్రశ్నించారు. మండలంలోని ఓడెడ్ గ్రామంలో సోమవారం రోజు విలేకరులతో మాట్లాడారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండు సంవత్సరాలకు సర్పంచ్ ఎన్నికలు నిర్వహించారని, సర్పంచులు ఎన్నికై ఐదు నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు.గ్రామాలలో తాగునీటి సమస్యలు, పారిశుద్ధ్య సమస్యలు తదితర ప్రజా ఇబ్బందులు పెరుగుతున్నాయని, అధికారులు కూడా గ్రామాల్లో పర్యటించడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం ఏ శాఖకు ఎవరు అధికారులు అనే విషయం కూడా ప్రజలకు అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు.మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తే సర్పంచులు, అధికారులు కలిసి గ్రామ సమస్యలపై చర్చించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# వేసవి శిక్షణ శిబిరం విద్యార్థుల ప్రతిభకు వేదిక

### పాఠశాలలో సందడి చేస్తున్న సమ్మర్ క్యాంప్ కలలు క్రీడలు....నైపుణ్యాల్లో మెరుగులు





**ఎల్లారెడ్డిపేట మే 25 (ప్రజా జ్యోతి)** ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా జెడ్ పి ఎస్ హెచ్ పి ఎం శ్రీ రాచర్ల బొప్పాపూర్ పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం విద్యార్థులలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుంది మే 11 నుంచి మే 25 వరకు 15 రోజులపాటు జరుగుతున్న ఈ సమ్మర్ క్యాంప్ లో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుకునే విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో విద్యార్థులకు చేతిరాత అభివృద్ధి ,డ్రాయింగ్ ,ఆర్ట్స్ ,డాన్స్ ,ఫోక్ సాంగ్స్ ,కోలాటం ,క్రీడలు వంటి విభిన్న అంశాలలో శిక్షణ అందిస్తున్నారు .బాలికలు ప్రత్యేకంగా కుట్లు ,,అల్లికలు ,ఎంబ్రాయిడరీ వంటి నైపుణ్యాలు నేర్చుకున్నారు. ప్రతిరోజు దాదాపు 90 మంది విద్యార్థులు హాజరవుతూ శిక్షణ పొందుతున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ కృష్ణారెడ్డి తెలిపారు. చేతిరాత నిపుణులు విద్యార్థులలో అక్షరాల అందాన్ని పెంపొందించే విధంగా శిక్షణ ఇస్తుండగా ,డ్రాయింగ్ మాస్టారు బొమ్మల రూపకల్పనలో మెలకువలు నేర్పిస్తున్నారు. డాన్స్ మాస్టర్ ఫోక్ డాన్స్ ,కోలాటం వంటి సాంప్రదాయ కళారూపాల్లో శిక్షణ ఇస్తూ విద్యార్థుల ప్రతిభను వెలికి తీస్తున్నారు .ఈ శిబిరం ద్వారా పిల్లలు ఆత్మవిశ్వాసం సృజనాత్మకత పెరుగుతుందని ఉపాధ్యా యులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి మాట్లాడుతూ సమ్మర్ క్యాంపు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంత ఉపయోగకరమని అన్నారు .ప్రతి సంవత్సరము ఇలాంటి శిక్షణ శిబిరాలు నిర్వహించడం ద్వారా పిల్లల్లో దాగి ఉన్న కలలను వెలికి తీసి వచ్చునని పేర్కొన్నారు .శిబిరంలో విజయ వంతంగా సాగుతూ ఉండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు కూడా తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు 9వ తరగతి విద్యార్థిని అమూల్య మాట్లాడుతూ చేతిరాతతో ఎంతో అభివృద్ధి సాధించడంతోపాటు కొత్త నైపుణ్యాలు నేర్చుకున్నానని తెలిపింది పదవ తరగతి విద్యార్థిని ప్రణతి మాట్లాడుతూ డ్రైవింగ్ పై మంచి అవగాహన పెరిగిందని ఈ శిక్షణా తలకు ఎంతో ఉపయో గపడిందని చెప్పింది ఐదవ తరగతి విద్యార్థిని శ్రీరక్ష కుట్లు అల్లికల లో కొత్త పద్ధతులు నేర్చుకున్నానని ఆనందం వ్యక్తం చేసింది పదవ తరగతి విద్యార్థిని హర్షిత ట్రైన్ శిక్షణ ఎంతో బాగా నచ్చిందని పేర్కొంది సాయి రిషి కోలాటం క్రీడలు డ్రాయింగు చేతిరాతనలో మరింత నాయకునితో సాధించారని ఆకాంక్షత వ్యక్తం చేసింది .మొత్తం ఈ సిమ్మర్ క్యాంప్ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలి కి తీస్తూ సెలవులను సార్థకత చేస్తూ ఆదర్శ శిక్షణాశుభ్రంగా నిలుస్తుంది.

## ఇల్లందకుంట పాఠశాలలో ఘనంగా సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు



**ఇల్లందకుంట మే 25 (ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మర్ క్యాంప్ మే 11 నుంచి 25 వరకు 15 రోజుల పాటు నిర్వహించగా, మండలంలోని ఆరవ తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు.క్యాంప్లో భాగంగా లాంగ్వేజ్ స్కిల్స్, కూచిపూడి నృత్యం, ఆర్ట్ అండ్ డ్రాయింగ్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అంశాల్లో ప్రత్యేక శిక్షణ అందించారు. ముగింపు సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్లీమ్ నస్మీన్ మాట్లాడుతూ, సమ్మర్ క్యాంప్ విద్యార్థుల మానసిక, శారీరక వికాసానికి తోడ్పడటంతో పాటు వారి సృజనాత్మకతను వెలికి తీయడంలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కూచిపూడి నృత్యం, కర్సివ్ హ్యాండ్రైటింగ్, చెస్, క్యారం, షటిల్ బ్యాడ్మింటన్, ఆర్ట్ అండ్ పెయింటింగ్ కార్యక్రమాలకు ప్రత్యేక ఇన్స్ట్రక్టర్లను నియమించి శిక్షణ అందించినట్లు చెప్పారు.పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యాబోధన జరుగుతోందని, పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించామని తెలిపారు. అలాగే కంప్యూటర్ ల్యాబ్, అటల్ టింకరింగ్ ల్యాబ్, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, సైన్స్ ల్యాబ్, గ్రంథాలయం, రుచికరమైన మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్బుక్స్ అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రతి విద్యార్థికి 21 వస్తువులతో కూడిన కిట్ బ్యాగ్ను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి కే. రాములు మాట్లాడుతూ, 15 రోజుల పాటు నిర్వహించిన ఈ సమ్మర్ క్యాంప్లో కూచిపూడి, హ్యాండ్రైటింగ్, ఇండోర్ గేమ్స్, చిత్రలేఖనం వంటి అంశాల్లో ప్రత్యేక శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే. జయప్రకాశ్, సిహెచ్ వేణు, కే. శంకర్, సమ్మర్ క్యాంప్ ఇన్స్ట్రక్టర్లు శ్రీమన్నారాయణ, సహశ్రీ, ధ్రువంశ్, రాజేందర్, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### పదవీ విరమణ పొందిన హోంగార్డుకు ఘన వీడ్కోలు

**కరీంనగర్ క్రైం,మే 25,ప్రజాజ్యోతి:**కరీంనగర్ పోలీస్ కమిషనరేట్లో 30 ఏళ్ల సుదీర్ఘ సేవల అనంతరం పదవీ విరమణ పొందిన హోంగార్డు నాముండ్ల సుందరయ్యకు సోమవారం ఘన వీడ్కోలు పలికారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆయనను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు.1996లో హోంగార్డుగా చేరిన సుందరయ్య విశిష్ట సేవలందించారని సీపీ కొనియాడారు .హోంగార్డుల సేవలు పోలీసు శాఖకు అమూల్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ ప్రతాప్,రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ రవి,ఇతర పోలీసు అధికారులు,హోంగార్డులు పాల్గొన్నారు,



# పచ్చిరొట్ట సాగుతో భూసారం పెంపు

## రైతులకు జీలుగ విత్తనాల పంపిణీ

## రైతులకు నష్టం జరగనివ్వను -- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణరావు



**సుల్తానాబాద్, మే 25: (ప్రజా జ్యోతి)** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, తన ప్రాణం ఉన్నంతవరకు రైతులకు ఎలాంటి నష్టం జరగనివ్వనని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు. సుల్తానాబాద్ ప్రాథమిక పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జీలుగ విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై రైతులకు 50 శాతం రాయితీపై జానుము, జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పచ్చిరొట్ట సాగు భూముల సారాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. జీలుగ వంటి పంటలను సాగు చేసి వాటిని భూమిలో కలియదున్నడం వల్ల భూసారం పెరిగి, రసాయన ఎరువులపై ఆధారపడటం తగ్గుతుందని పేర్కొన్నారు. రైతులు సేంద్రియ ఎరువుల వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, రైతులు విక్రయించిన ధాన్యానికి రెండు రోజుల వ్యవధిలోనే వారి ఖాతాల్లో నగదు జమ అవుతోందన్నారు. ఇప్పటివరకు సహకార సంఘం ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ధాన్యం కొనుగోలు జరిగిందని తెలిపారు. రైతుల పక్షాన ప్రభుత్వం నిరంతరం నిలబడుతోందని చెప్పారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై కూడా విమర్శలు గుప్పించిన ఆయన, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని ఆరోపించారు. గతంలో రైతుల ధాన్యంపై కోతలు విధించినవారే ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి కటింగ్ లేకపోవడంతో ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు అంశాలు లేక రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అలాగే రైతులు వరి కొయ్యలను కాల్చకూడదని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. కొయ్యలను కాల్చడం వల్ల భూసారం తగ్గిపోవడంతో పాటు పర్యావరణానికి నష్టం కలుగుతుందని, అగ్నిప్రమాదాల ప్రమాదం కూడా పెరుగుతుందని హెచ్చరించారు. రైతులు సంయమనం పాటించి శాస్త్రీయ పద్ధతులతో సాగు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నేత ధన్నాయక్ దామోదర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్,మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి, సంఘం సీఈవో బూర్గు సంతోష్, తోపాటు డైరెక్టర్లు కూ కట్ల ఓదెలు, పోతర్ల కమలమ్మ, గెల్లు పద్మ, సురేష్ రెడ్డి, దాసరి విజయ్,కౌన్సిలర్లు వ్యవసాయ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొనగా, ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ సంఘం సీఈవో బూర్గుసంతోష్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణ ారావును, ప్రజా ప్రతినిధులను శాలువాతో ఘనంగా సత్కరించారు

# కొత్తపల్లి,నర్మాల మానేరు క్యాంపు లో 4 అంగన్వాడి కేంద్రాలు ప్రారంభం





**గంభీరావుపేట మే 25 (ప్రజా జ్యోతి);** గంభీరావుపేట మండలం నర్మాల, కొత్తపల్లి గ్రామల లో సోమవారం రోజున నాలుగు అంగన్వాడి కేంద్రాలను నర్మల గ్రామంలో ఒక టి కొత్తపల్లి గ్రామంలో మూడు అంగన్వాడి కేంద్రంల ను గ్రామ సర్పంచ్ రాజ బోయిన అర్చన, మార్కెట్ కమిటీ చైర్మన్ కోమిరిశెట్టి విజయ, తాసిల్దార్ మారుతి రెడ్డిలతో కలిసి అంగన్వాడి భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగారాం, సూపర్వైజర్ రేణుక, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, గంభీరావుపేట మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, నర్సింలు, తో పాటు వివిధ గ్రామాలకు చెందిన వార్డు సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ "ప్రజావాణికి" 23 దరఖాస్తులు.



**కరీంనగర్ కార్పొరేషన్, మే 25(ప్రజాజ్యోతి ):-** ప్రజావాణికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో సోమవారం రోజు "ప్రజావాణి" కార్యక్రమం జరిగింది. నగరపాలక సంస్థ పరిదిలోని పలు డివిజన్ల నుండి పలు రకాల సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల నుండి కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ స్వయంగా దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 23 దరఖాస్తులలో టౌన్ ప్లానింగ్ 9 , రెవెన్యూ 5, ఇంజనీరింగ్ 1, పారిశుధ్యం 4, పెన్షన్ 3, ఎస్టాబ్లిష్మెంట్ 1 చొప్పున వచ్చాయి. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమం లో ప్రతి సోమవారం ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వచ్చే దరఖాస్తులను సెక్షన్ల వారిగా అధికారులకు అప్పగించి...నిబంధనల ప్రకారం అర్హత కలిగిన ప్రతి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రజావాణి దరఖాస్తుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించకుండా సమస్యను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్, డిసిపి బషీరొద్దిన్, ఏసిపి శ్రీధర్, సూపరింటెండెంట్ సునీల్, షాహిదా, వెటర్నరీ అధికారి దుర్గా ప్రసాద్ రెడ్డి, ఎంహెచ్ఓ సుమన్, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై నేడు కాంగ్రెస్ ధర్నా



**ధర్మారం,మే25(ప్రజా జ్యోతి న్యూస్):**కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచినందుకు నిరసనగా మంగళవారం ఉదయం 10 గంటలకు ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేతృత్వం వహిస్తారని పేర్కొన్నారు. పెరిగిన ఇంధన ధరల వల్ల సామాన్య ప్రజలపై తీవ్ర భారం పడుతోందని, కేంద్ర ప్రభుత్వం వెంటనే ధరల పెంపును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. ధర్నా కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# బదనకల్‌లో వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**ముస్తాబాద్, మే 25 ( ప్రజా జ్యోతి):** బదనకల్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఆర్వో సార్ సహకారంతో హమాలీలు, సొసైటీ సిబ్బంది మరియు రైతుల మధ్య సమన్వయం కల్పిస్తూ వడ్ల కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే రైతులు ఇబ్బందులు పడకుండా వరి ధాన్యం తూకాలు వేగంగా పూర్తి చేయాలని కోరారు. రైస్ మిల్ యజమానులతో మాట్లాడి ధాన్యం అన్లోడింగ్ త్వరగా జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేయగా, ఎండి సర్వర్ పాషా పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకరిస్తున్న అధికారులు, హమాలీలు, సొసైటీ సిబ్బంది, రైస్ మిల్ యజమానులు మరియు రైతులందరికీ గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన మాల సంఘ సభ్యులు



**తిమ్మాపూర్ మే 25 ( ప్రజాజ్యోతి ) :-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో తుడిచర్ల పోచయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా పోచయ్య కుటుంబ సభ్యులకు సోమవారం మాల సంఘం తరుపున యాభై కిలోల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో మాల కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చెడిపోయిన చేతి పంపులకు మరమ్మతులు..



**ముత్తారం,మే 25 (ప్రజా జ్యోతి)** మండలంలోని ఓడెడ్ గ్రామంలో వేసవి కాలం దృశ్య చేతిపంపులు మొరాయించడంతో గ్రామ ంలోని ప్రజలకు నీళ్ల ఇక్కట్లు తలెత్తడంతో వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్, పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, ఆధ్వర్యంలో చెడిపోయిన చేతిపంపులను మర మ్మత్తులు చేశారు. చేతి పంపులు మరమ్మతులు చేపించి నీటి సమస్య తీర్చడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్ర మంలో గ్రామ కార్యదర్శి బూర్ల రాజేందర్, ప్రభాకర్, సిబ్బంది దాసరి రవీందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బొప్పాపూర్ హైస్కూల్లో సమ్మర్ క్యాంపు ముగింపు....



**ఎల్లారెడ్డిపేట మే 25 ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డిపేట మం డలం లోని రాచర్ల బొప్పాపూర్ం గ్రామంలో గత 15 రోజులుగా వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రభుత్వం ప్రారంభించింది సోమవారం రోజున సమ్మర్ క్యాంపు ముగింపు ఉత్సవానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాది ,కారి గ్రామ సర్పంచ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు మండల విద్యాధికారి జి కృష్ణ హరి మాట్లాడుతూ రీసో శిక్షణ శిబిరంలో చేతిరాత అలకుట్లు అల్లికలు ట్రయంగు డాన్స్ ఫోక్ సాంగ్ నేర్చుకోండి ప్రదర్శించడంతో సంతృప్తిని వ్యక్తం చేస్తూ విద్య ద్వారా దేనినైనా సాధించవచ్చునని విద్య మనిషికి మూడో కన్ను ప్రతివారు విద్యలో రాణించాలని అభివృద్ధి చెందవ చ్చునని విద్యార్థులు నిర్దేశించి అన్నారు అనంతరం ప్రతిభ పార్టీ వాళ్ళు ప్రదర్శించిన డాన్స్ మాస్టర్ ప్రదర్శన అనంతరము మెమొంటో సర్టిఫికెట్ ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు ఎన్ కృష్ణారెడ్డి సర్పంచి ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ఎంఈఓ కృష్ణ హరి ఉపాధ్యాయులు ధర్పల్లి శ్రీనివాస్ ఉమేష్ అనిల్ కళావతి చంద్రయ్య ఉపేందర్ బాలయ్య భరత్ రవీందర్ ఉపాధ్యాయులు పాల విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా మహిళా వారోత్సవాలు

### మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుంది మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ కార్పొరేషన్, మే 25(ప్రజాజ్యోతి ):-** మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతే లక్ష్యంగా... సమాజ అభివృద్ధి లో మహిళల పాత్ర కీలకమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా వారోత్సవాలు కరీంనగర్ లో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా సోమవారం రోజు నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో గల కళాభారతి వేదికగా మహిళా శిషు సంక్షేమ, మెప్మా నగరపాలక సంస్థ సంయుక్త ఆద్వర్యంలో నిర్వహించిన " మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి" కార్యక్రమానికి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, సుడా చైర్మన్ నరెంధర్ రెడ్డి, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనం చేసి... మహిళా వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం న్యూట్రిషన్ మిషన్ థీమ్ లో భాగంగా పోషకాహార నియమాల పై మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. రేవంతన్న కానుకగా ప్రభుత్వం అందించిన చీరలను మహిళా సమాఖ్య సంఘాల సభ్యులకు ముఖ్య అతిథులు తమ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం మహిళా సమాఖ్య సంఘాలకు బ్యాంకు లికేజీకి సంబంధించిన 14. 20 కోట్లు, 19.24 లక్షల రుణాల రెండు జంభో చెక్కులను అందజేయడంతో పాటు వంటల పోటీల్లో పాల్గొన్న అంగన్వాడీ టీచర్లకు మొమెంటాలు అందజేశారు. బాల్య వివాహాల నిర్మూలణ, చైల్డ్ కేరింగ్ కు సంబంధించిన 1098,181 టోల్ ఫ్రీ నెంబర్ పోస్టర్ ను ముఖ్య అతిథులు తమ చేతుల మీదుగా ఆవిష్కరించారు. మహిళా వారోత్సవాల్లో చేపట్టబోయే కార్యక్రమాల పై మహిళలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ముఖ్య అతిథులు మహిళా సమాఖ్య సంఘాల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్, హెల్త్ క్యాంపు సెంటర్ సందర్శించి పరిశీలించారు. 25 నుండి 30 వ తేది వరకు ఐదు రోజుల పాటు ఈ మహిళా వారోత్సవాల్లో పోషకాహార మిషన్ ద్వారా వంటకాల పోటీలు, ప్రదర్శన, జంక్ ఫుండ్, పోషకాహారం పై అవగాహన, గర్బిణీ స్త్రీలకు రక్తహీనత పరిక్షలు చేయడం, వార్డుల వారిగా మహిళా సంఘాల ఆద్వర్యంలో ప్రత్యేక సమావేశాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల పై అవగాహన, బాల్య వివాహం... బతుకు ఆగం పేరుతో బాల్య వివాహాల నిర్మూలణ పై అవగాహన, నూతన మహిళా సమాఖ్య సంఘాల ఏర్పాటు చేయుట, మహిళల బద్రత పై షీటీమ్స్, ఫోక్సో, తదితర మహిళా చట్టాల అమలు, నిబంధనల పై అవగాహన, మహిళా సమాఖ్య సంఘాల లోన్ మేళా, నూతన అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సమాఖ్య భవనాల ఏర్పాటు, అమ్మ మాట... అంగన్వాడీ బాట పేరుతో అంగన్వాడీ, బడిబాట కార్యక్రమం, అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాల్లో పిల్లలను చేర్చడం లాంటి తదితర కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. మహిళల ఆరోగ్యం పట్ల నగరపాలక సంస్థ సంస్థ ప్రత్యేక శ్రద్ద వహించి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. మహిళలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి.... ప్లాస్టిక్ రహిత కరీంనగర్ గా మార్చేందుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కరీంనగర్ నగరపాలక సంస్థ మెరుగైన పారిశుధ్యానికి మహిళా సమాఖ్య సభ్యులు సహాకరించాలని మీ ఇంటిని ఎలా శు భ్రంగా ఉంచుతారో కరీంనగర్ నగరాన్ని కూడ అంతే శుభ్రంగా ఉంచేలా కృషి చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సాధికారతే ద్యేయంగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు మహిళల కోసం చేపడుతుందని తెలిపారు. మహిళలు అభివృద్ధి చేంది దేశాన్ని అభివృద్ధి చేయాలని పిలుపు నిచ్చారు. నగరపాలక సంస్థ ఆద్వర్యంలో మహిళ సంఘాల భవనాలు లేని చోట త్వరలో మహిళా సమాఖ్య సంఘాల భవనాలు నిర్మాణం చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మహిళల కోసం నరేంద్ర మోడీ మరో సారి మహిళ బిల్లును ప్రవేశ పెట్టి... సమ న్యాయం కల్పిస్తారని స్పష్టం చేశారు. ఆనాటి అటల్ బిహారి వాజ్ పాయ్ పరిపాలనలోనే మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడం కోసం మహిళా సమాఖ్య సంఘాలను ఏర్పాటు చేశారని... అప్పటి నుండి నేటికి వరకు సమాఖ్య సంఘాలు విజయవంతంగా సాగడం హర్షనీయం అన్నారు. మహిళల కోసం నగరపాలక సంస్థ అన్ని రకాల సహాకారం అందిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ మేయర్, సివిల్ సప్లై చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, కార్పోరేటర్లు అంజన్ కుమార్, తాటి ప్రభావతి, గొట్టె ముక్కుల ఉమారాణీ, సాదినేని లావణ్య, విప్పల సాయి జ్యోతి, బోట్ల శ్యామల, ఆకుల నందిని, ఆకుల నర్మధ, గాజ రమ,పొన్నం లక్ష్మీ, మల్లిఖార్జున్ రాజేంధర్, వాసాల రమేష్, గుమ్మడి రాజు, చంద్ర, బాస్కర్ నాయక్, మల్లేషం, డిప్యూటీ కమీషనర్ వేణు మాధవ్, డీఎంవో సరస్వతి, సిడిపివో సబిత, డిఎంసీ శ్రీ వాణీ, టీఎంసీ మానస, సీయోను, మహిళా సమాఖ్య సంఘాల సభ్యులు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయరమణరావును కలిసిన తూము రవీందర్



**పెద్దపల్లి ప్రతినిధి, మే 25 ప్రజా జ్యోతి;** చింతకుంట విజయ రమణారావు ను ఈ రోజు తూము రవీందర్ పటేల్, తహసీల్దార్, డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, పెద్దపల్లి మరియు జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమ ణరావు మాట్లాడుతూ పెద్దపల్లి డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో ఉన్న వివిధ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, సేవాభావంతో విధులు నిర్వహించి డివిజన్‌కు మంచి పేరు తీసుకురావాలని కోరారు.అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారంలో తాను కూడా పూర్తిస్థాయిలో సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. దీనికి స్పందించిన తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ, ప్రజల అభ్యున్నతి కోసం తన వంతు కృషి చేస్తూ సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తానని తెలిపారు

# యూత్ కాంగ్రెస్ వినూత్న నిరసన



కరీంనగర్ కలెక్టరేట్,మే 25 (ప్రజాజ్యోతి ) పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్‌లోని ఇందిరా చౌక్ వద్ద వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆటో రిక్షాకు తాడు కట్టి లాగుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం,కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం నెల రోజుల వ్యవధిలోనే నాలుగు సార్లు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతోందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగిపోయాయని, పేద మరియు మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.యూపీఏ ప్రభుత్వ హయాంలో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు అధికంగా ఉన్నప్పటికీ సామాన్యులపై భారం పడకుండా ఇంధన ధరలను నియంత్రించామని పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం రూపాయి విలువ పడిపోవడం, కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాల కారణంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి ప్రజల జీవనం కష్టమైందని ఆరోపించారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన ఇంధన ధరలను వెంటనే తగ్గించాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఫహద్, అసెంబ్లీ అధ్యక్షుడు పంజాల కృపాసాగర్, కార్పొరేషన్ అధ్యక్షుడు ఉప్పరి విశాల్, కార్పొరేటర్లు వరాల నరసింగం, పడాల శ్రీజ అజయ్, గుమ్మడి రాజ్‌కుమార్, పర్వతం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ అభివృద్ధికి దాసరి మనోహర్ రెడ్డి కృషి మరువలేనిది:

**- బీఆర్ఎస్ యూత్ నాయకులు**



సుల్తానాబాద్, మే 25: (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని బీఆర్ఎస్ యూత్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు వహీద్ మాట్లాడుతూ, దాసరి మనోహర్ రెడ్డి ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి రూ.19 కోట్ల నిధులు తీసుకువచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.సీడీపీ నిధులతో రూ.3 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, రూ.5 కోట్లతో 35 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, వివిధ గ్రామాలకు బీటీ రోడ్లు, పట్టణంలోని కూడళ్లలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు టీయూఎఫ్ఐడీసీ నిధులతో రూ.11 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టారని వివరించారు. సుల్తానాబాద్ పట్టణం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గణనీయంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు.అనంతరం యూత్ వైస్ ప్రెసిడెంట్ గాజుల అరుణ్ కుమార్ మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. రైతుల సమస్యలను ప్రశ్నిస్తే ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే రైతుల సమస్యలపై దృష్టి సారించి, ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం తరలింపునకు అవసరమైన లారీలను ఏర్పాటు చేసి కొనుగోళ్లు వేగవంతం చేయాలని, రైతుల ఖాతాల్లో సకాలంలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు ఆరేపల్లి ప్రశాంత్, ఎండీ సల్మాన్, చిటికెల పరమేష్, కందునూరి కిరణ్, ఎస్‌కే షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# సలంద్రి అగ్నిప్రమాదంపై ఎక్సైజ్ అధికారుల విచారణ



ధర్మారం,మే25(ప్రజా జ్యోతి న్యూస్):ధర్మారం మండలంలోని సలంద్రి సమీపంలో ఇటీవల చోటుచేసుకున్న అగ్నిప్రమాద ఘటనలో పూర్తిగా తాటి వనం కాలిపోవడంతో సోమవారం పెద్దపల్లి ఎక్సైజ్ శాఖ అధికారులు ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.పెద్దపల్లి ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు,ఎస్సై జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు ప్రమాద స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పంచనామా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక గౌడ సంఘం సభ్యులను, గ్రామస్తులను అడిగి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందా లేక ఇతర కారణాలున్నాయా అనే కోణంలో అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం.ప్రమాదంలో అనేక తాటి చెట్లు దగ్ధ మవడంతో గౌడ కులస్తులకు భారీ నష్టం వాటిల్లినట్లు తెలిపారు.అధికారులు కాలిపోయిన తాటి చెట్ల సంఖ్య,జరిగిన ఆస్తి నష్టం తదితర వివరాలను నమోదు చేశారు. నష్టపరిహారం అంచనా వేసి పూర్తి నివేదికను ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు తెలిపారు. బాధితులకు ప్రభుత్వం తరపున సహాయం అందించే అంశంపై కూడా పరిశీలిస్తామని పేర్కొన్నారు. స్థానికులు త్వరితగతిన నష్టపరిహారం అందించాలని అధికారులను కోరారు.

# జమ్మికుంట మున్సిపాలిటీ పిట్టలవాడ ప్రజల తాగునీటి గోస

**- స్పందించని 5వ వార్డు కౌన్సిలర్**

**- చైర్మన్, కమిషనర్ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి**



జమ్మికుంట, మే 25 (ప్రజాజ్యోతి): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు పిట్టలవాడ రైల్వే గేట్ సమీపంలో నివసిస్తున్న సుమారు 70 కుటుంబాలు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు..గత ఐదు రోజులుగా మంచినీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారు .తాగునీరు లేక నిత్యావసర పనులు సైతం చేయలేని పరిస్థితి నెలకొన్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు కాలనీలో చెత్తాచెదారం పేరుకుపోవడం, వీధి దీపాలు పనిచేయకపోవడం వల్ల రాత్రి వేళల్లోఖ భయాందోళనలు నెలకొన్నాయని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలపై స్థానిక 5వ వార్డు కౌన్సిలర్‌ను పలుమార్లు సంప్రదించినప్పటికీ సరైన స్పందన లభించలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. "మీరు మాకు ఓటేయలేదు.. మీతో మాకు సంబంధం లేదు" అంటూ కౌన్సిలర్ భర్త నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని స్థానికులు వాపోయారు.తక్షణమే మున్సిపల్ చైర్మన్, కమిషనర్ స్పందించి మంచినీటి సరఫరాను పునరుద్ధరించడంతో పాటు పారిశుద్ధ్య చర్యలు చేపట్టి, వీధి దీపాలను ఏర్పాటు చేయాలని పిట్టలవాడ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పడదెబ్బతో వ్యక్తికి అస్వస్థత 108 లో తరలింపు



మంథని, మే 25 (ప్రజాజ్యోతి): మంథని మున్సిపాలిటీ పరిధిలోని బోయిన్ పేటకు చెందిన రాచకొండ నరసయ్య (51) ఎండ తీవ్రతతో అస్వస్థతకు గురయ్యాడు. మంథని కోర్టుకు హాజరై ఇంటికి తిరిగి వచ్చాక తీవ్ర అస్వస్థకు గురి అవ్వడంతో స్థానికులు 108కి సమాచారం అందించారు. 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంథనిలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించిన పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కొరకు గోదావరిఖనిలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించిన 108 అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్, పైలట్ ఆకుల మల్లేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పంట అవశేషాలను తగలబెట్టవద్దు

### – రైతు సోదరులకు పోలీసుల విజ్ఞప్తి

**చొప్పదండి, మే 25 (ప్రజా జ్యోతి):** మండలంలోని రైతు సోదరులు పంట అవశేషాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తగలబెట్టరాదని చొప్పదండి పోలీసులు సోమవారం నాడొక పత్రిక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ఇటీవలి కాలంలో వ్యవసాయ భూముల్లో పంట కోత అనంతరం మిగిలిన గడ్డి, పంట అవశేషాలను రైతులు కాల్చడం వలన మండలంలోని పలు గ్రామాల్లో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న ఎండ తీవ్రత, గాలుల ప్రభావంతో మంటలు వేగంగా వ్యాపించి సమీప పంట పొలాలు, విద్యుత్ తీగలు, చెట్లు, గృహాలు, ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగే అవకాశం ఉందన్నారు.పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు భూమి సారవంతత కూడా తగ్గిపోతుందని,ఈ నేపథ్యంలో రైతు సోదరులు పంట అవశేషాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తగులబెట్టరాదని కోరారు. పంట అవశేషాలను కాల్చకుండా పశువుల మేతగా లేదా సేంద్రీయ ఎరువుగా వినియోగించాలన్నారు.పొలాల్లో మంటలు వేయాల్సిన పరిస్థితి వచ్చినా, సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, రహదారుల సమీపంలో మంటలు వేయరాదని,ఎండ , గాలి ఎక్కువగా ఉన్న సమయాల్లో అగ్ని పెట్టడం పూర్తిగా నివారించాలన్నారు.చిన్న మంట కూడా పెద్ద అగ్ని ప్రమాదానికి దారితీయవచ్చని గుర్తుంచుకోవాలని,ఎక్కడైనా మంటలు కనిపించిన వెంటనే అగ్నిమాపక శాఖ లేదా పోలీసులకు సమాచారం అందించాలన్నారు.ప్రజల ప్రాణాలు, ఆస్తులు, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, రైతులు సహకరించి అగ్ని ప్రమాదాలను నివారించాల్సిందిగా కోరారు.

## నేటి నుండి వివోఏల నిరవధిక సమ్మె



**గంభీరావుపేట, మే 25 ( ప్రజా జ్యోతి)** సమస్యల పరిష్కార సాధనలో గంభీరావుపేట మండలంలోని వివోఏ సోమవారం నుండి నిరవధిక సమ్మె పాటించనున్నాయి. డిమాండ్లతో కూడిన సమ్మె నోటీస్ ను తహసిల్దార్ మారుతి రెడ్డి, పోలీస్ స్టేషన్ లో అందజేశారు. వివోఏ లకు కనీస వేతనము 20 వేలు కల్పించాలని, హెచ్ఆర్ పాలసీ, రెండు లక్షల ఆరోగ్య బీమా, సెర్పు ఉద్యోగులుగా గుర్తింపు, వివో ఏలను సీసీలుగా పదోన్నతి, ట్యాప్ సౌకర్యము తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ కు అందజేశారు. నిరవధిక సమ్మె చేస్తున్నట్టు ప్రకటించారు. సమ్మె నోటీస్ అందజేశారు. మండలానికి చెందిన ఎల్ల పద్మ, మంజుల, సంతోష, మమత, తో పాటు పలువురు సీసీలు వివోఏలు పాల్గొన్నారు.

## రైతులు పంట అవశేషాలను కాల్చవద్దు: ఎస్ఐ



**గంగాధర మే 25: (ప్రజా జ్యోతి):** వ్యవసాయ భూముల్లో పంట కోత అనంతరం మిగిలిన గడ్డి, పంట అవశేషాలను రైతులు కాల్చడం నివారిం చాలని గంగాధర ఎస్ఐ బి. వంశీ కృష్ణ తెలిపారు. గడ్డి కాల్చడం మూలంగా అగ్ని ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. పర్యావరణ కాలుష్యంతో పాటు భూమి సారవంతం దెబ్బ తింటుందని పేర్కొన్నారు. వరి కొయ్యలను కాల్చకుండా భూమి లోనే దున్నితే సేంద్రియ ఎరువుగా ఉపయోగ పడుతుందని వివరించారు.

# జమ్మికుంట మున్సిపాలిటీ లో మహిళలకు చీరల పంపిణీ..

**జమ్మికుంట,మే25 ( ప్రజాజ్యోతి ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం సోమవారం మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళ సంఘాలలోని సభ్యులకు, సంఘంలో లేని మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ చీరల పంపిణీ కార్యక్రమం మరో మూడు రోజు లు ఉంటుందని ఆయన తెలిపారు. మహిళలు మీ వార్డులలో పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజు, వార్డు ఆఫీసర్ గోపి భాస్కర్, గుంటి సాయికృష్ణ, సి ఎల్ అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు సరళ, రజిత లతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా మట్టి తరలింపు

### ...ఆరు టిప్పర్లు సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు



**పెద్దపల్లి ప్రతినిధి, మే 25 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గు ప్తవెడి ప్రాంతం నుంచి మట్టి తరలిస్తున్న టిప్పర్లపై సోమవారం రెవెన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేని ఆరు టిప్పర్లను సీజ్ చేశారు.స్థానిక 16వ వార్డు కౌన్సిలర్ నాంసాని శ్రీనివాస్, బొంకురి అవినాష్ మట్టి లారీల రాకపోకలపై అనుమానం వ్యక్తం చేస్తూ వాటిని అడ్డుకొని అధికారులకు సమాచారం అందించారు. అనంతరం పెద్దపల్లి మినీ ట్యాంక్‌బండ్ వద్ద డిప్యూటీ తహసీల్దార్ విజేందర్ ఆధ్వర్యంలో మొత్తం 21 టిప్పర్లను తనిఖీ చేశారు.తనిఖీలలో ఆరు టిప్పర్లకు సంబంధించి ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు, అనుమతులు లేకపోవడం గుర్తించిన అధికారులు వాటిని సీజ్ చేశారు. అక్రమంగా మట్టి తరలింపులపై కఠిన చర్యలు కొనసాగుతాయని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.

# నష్టపోయిన గీతకార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

### –సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్

**జమ్మికుంట, మే25 ( ప్రజాజ్యోతి):** హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట మండలం మడిపల్లి తనుగుల వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి కమలాపూర్ మండల కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదంలో వేల సంఖ్యలో తాటి ఈత వనాలు దగ్ధం కాగా ఈ మేరకు సోమవారం తనుగుల మడిపల్లి లో ఘటనా స్థలాన్ని సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో వేల సంఖ్యలో తాటి ఈతవనాలు దగ్ధం కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు నిత్యం కల్లు గీస్తూ జీవనో



పాధి పొందుతున్న ఎంతోమంది గీత కార్మికులు ఈ ప్రమాదం వల్ల ఉపాధి కోల్పయి రోడ్డున పడ్డారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి గీత కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు త్వంలోనే సంబంధిత ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రం అందజేయనున్నట్లు రంజిత్ కుమార్ గౌడ్ తెలిపారు.

## జగ్గయ్య పల్లె గ్రామంలో తీవ్రగాలికి లేచిపోయిన ఇల్లు పైకప్పు.

**కాల్వ శ్రీరాంపూర్ మే 25 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .జగ్గయ్య పల్లె గ్రామానికి చెందిన ఉమ్మన వీణ రాజయ్య కు చెందిన ఇల్లు పైకప్పు రేకులు సోమవారం రోజున వీచిన తీవ్రగాలికి పైకప్పు గల రేకులు లేచిపోయి తీవ్ర నష్టం వాటిల్లింది .దీనితో నిలువ నీడ కరువైంది. వచ్చేది వర్షాకాలం ఉండేది ఎక్కడ అని కుటుంబీకులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి. నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# గన్ని సంచులు,లారీల కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## మేడారం సింగిల్ విండో చైర్మన్ బలరాం రెడ్డి



**ధర్మారం మే25(ప్రజా జ్యోతి న్యూస్):**మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం రోజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికార కాంగ్రెస్ పార్టీని విమర్శించగానే కాంగ్రెస్ నాయకులు వెంటనే కౌంటర్ ప్రెస్‌మీట్‌లు ఏర్పాటు చేసి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై స్పందించాల్సిన కాంగ్రెస్ నాయకులు రాజకీయ ఆరోపణలకే పరిమితమవుతున్నారని విమర్శించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు బలరాం రెడ్డి మాట్లాడుతూ,గన్ని సంచులు,లారీల కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇవి ఏవి పట్టించుకోకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధి పనులను పక్కనబెట్టి ప్రతిపక్ష పార్టీపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌పై చౌకబారు విమర్శలు చేయడం మానుకొని ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజా సమస్యలను పరిష్కరించి ప్రజల విశ్వాసాన్ని పొందాలని హితవు పలికారు.అదేవిధంగా తమ నేత ఈశ్వర్‌పై వ్యక్తిగత విమర్శలు కొనసాగితే సహించబోమని హెచ్చరించారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలోనూ అభివృద్ధి జరిగిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని అన్నారు. మాజీ రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు రాజయ్య మాట్లాడుతూ, రాజకీయాల్లో విమర్శలు విధానాల పరంగా ఉండాలని, వ్యక్తిగత దూషణలకు దిగడం తగదని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం అయితే బీఆర్ఎస్ పార్టీ తరఫున గట్టిగా ప్రతిస్పందిస్తామని స్పష్టం చేశారు.రైతుల తరఫున మాట్లాడితే వ్యక్తిగత దాడులు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు కల్లాల వెంబడి తిరిగి రైతుల బాధను చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు పాకాల రాజయ్య,మాజీ అధ్యక్షులు శ్రీధర్,పట్టణ శాఖ అధ్యక్షులు రాంబాబు,సర్పంచ్ మోతే కనకయ్య,మంద శ్రీనివాస్,మాజీ ప్రజా ప్రతినిధులు, మిట్ట తిరుపతి,శ్రీనివాస్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి బోనాల కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

## – మహిళ సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**కొడిమ్యాల,మే 25,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల కార్యక్రమానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా తుర్కాకాశినగర్ గ్రామంలో పది లక్షలతో నిర్మించ తలపెట్టిన ప్రతిభ మహిళా సంఘం విఓ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మహిళా సంఘాలు గ్రామీణాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం జీవన్‌రెడ్డి, ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కొండూరి రాజేష్, ప్యాక్స్ చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు, గోగూరి మహిపాల్‌రెడ్డి, మల్లిఖార్జున్‌రెడ్డి,గాజుల అజయ్, వివిధ గ్రామాల సర్పంచులు,ముదిరాజ్ సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో మృతి చెందిన నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



**సారంగాపూర్, మే 25 (ప్రజా జ్యోతి):** సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన కోడిమ్యాల శ్రీనివాస్ (45) సోమవారం వడదెబ్బతో మరణించారు. నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియలకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ చేకుట అరుణ – శేఖర్ మానవత్వంతో స్పందించారు. బాధిత కుటుంబానికి రూ. 5,000/- నగదు సాయం అందించి, గ్రామస్థుల సహకారంతో అంత్యక్రియలు పూర్తి చేయించారు. అనంతరం ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సమస్యలతో పాటు సామాజిక కార్యక్రమాల్లోనూ ముందుండే యువ సర్పంచ్ చొరవపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆసాల లచ్చయ్య, మాజీ ఎంపీటీసీ కొండ్ర రామచంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి, వార్డు సభ్యులు మరియు ు పాల్గొన్నారు.

# సబ్సిడీపై పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు: వ్యవసాయాధికారి



గంగాధర మే 25: (ప్రజా జ్యోతి) మండలంలోని రైతువేదిక గంగాధర, రైతువేదిక కురిక్యాల, ఖణజమీా గంగాధర, ఖణజ మీా మధురా నగర్, ఖ ణ జ వీ ా బూరుగుపల్లి ఆగ్రోస్ గంగాధరలో జీలుగ విత్తనాలు 50% సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని సోమవారం మండల వ్యవసాయాధికారి రాచకొండ శ్రీనివాస్ తెలిపారు. 30 కేజీల జీలుగ బస్తా ధర 2453/- రూపాయలు ఉంటుందని తెలిపారు. కావున కావలిసిన రైతులు పట్టా పాసుబుక్, ఆధార్ కార్డు జిరాక్స్ లతో సంప్రదించి పచ్చిరొట్టె ఎరువులు తీసుకోవాలని సూచించారు.

# గుండెపోటుతో డీలర్ బోయిని నరసయ్యమృతి

## నివాళులు అర్పించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్ మే 25 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. ఇప్పలపల్లె గ్రామానికి చెందిన. బోయిని నరసయ్య .శ్రీరాంపూర్ మండల కేంద్రంలో చౌక ధరల దుకాణం డీలర్గా పనిచేస్తున్నాడు. గుండెపోటుతో మృతి చెందాడు .మృతుని పార్థివ దేహానికి మాజీ ఎంపీపీ కోపగోని సారయ్య గౌడ్ సోమవారం రోజున నివాళులు అర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణ సదయ్య. సర్పంచులు బంగారు రమేష్. జిన్న రామచంద్రారెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ. మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. ఉపసర్పంచ్ గోలి సుధాకర్. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునీర్ తదితరులు ఉన్నారు.

# గుంటపల్లి చెరువు తండాలో పిడుగు పడి ఎద్దు మృతి



**ఎల్లారెడ్డిపేట మే 25 (ప్రజా జ్యోతి** )ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్పూర్ గుంట పల్లి చెరువు తండాలో గ్రామపంచాయతీ పరి ధిలో ఈదురుగాలులతో కూడిన వర్షం పడి పిడుగు పాటుకు గుటపెల్నిచెరు తండాలో ఒక ఎద్దు మృతి చెందింది అల్మాస్పూర్లో ఈదుగాలుకు చెట్టు విరిగి ఉచ్చెడి సుమన్ రెడ్డి ఒక కారు ధ్వంసం జరిగింది. రేకులు ఇండ్లకు గాలికి ఎగిరిపోయిన సంఘ టనలు మండలంలో జరిగాయి .ఎద్దు మృతి చెందిన సంఘ టనలో రైతును ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ గణేష్ మాజీ సర్పంచ్ పుణ్య నాయకు న్ని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



మేడిపల్లి మే 25 ప్రజా జ్యోతి ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి నాయకత్వంలో సోమవారం రోజున అర్హులైన వారికి సీఎం సహాయ నిధి నుండి వచ్చిన చెక్కులను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించడానికి కృషి చేసినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు, అలాగే స్థానిక నాయకులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు గుగ్గిల రమేష్, ఉప సర్పంచ్ అదే రవితేజ, మాజీ కోఆప్షన్ నెంబర్ యూసుఫ్, ఏఎంసీ డైరెక్టర్ మోబిన్ , వార్డు సభ్యులు రాజేష్ , సుమేరా అనీష్ - మూషిన్, నాయకులు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట అంగన్వాడీ కేంద్రంలో మహిళా వారోత్సవాలు



రాయికల్, మే 25 (ప్రజా జ్యోతి)రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-2లో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ మహిళలకు శ్రీమంతాలు నిర్వహించగా, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు చేపట్టారు. అలాగే మహిళలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం పోషకాహార పదార్థాలు, చిరుధాన్యాల వినియోగంపై అవగాహన కల్పించారు. ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన ఆహారపు అలవాట్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగు రాజగంగు అంజయ్య, ఉపసర్పంచ్ తునికి రంజిత్ కుమార్, కార్యదర్శి రాజేష్, వార్డు సభ్యులు, కారోబార్ రమేష్, అంగన్వాడీ టీచర్లు అనురాధ, లలిత, సుజాత, ఆశా కార్యకర్తలు రజిత, సత్యవతి, ఆయమ్మలు బుచ్చమ్మ, శంకరవ్వ, లక్ష్మి, గర్భిణీ స్త్రీలు, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులకు జైలు

### -మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదు,
### - ఎస్సై, ఉదయ్ కుమార్

**ఎండపల్లి, మే 25, ప్రజా జ్యోతి,** మద్యం సేవించి, వాహనాలు నడిపిన ముగ్గురికి జైలు శిక్ష విధించినట్లు వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్ తెలిపారు, జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డిఎస్పి పురుషోత్తం రెడ్డి సూచన మేరకు ధర్మపురి సిఐ ఎ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్, తన సిబ్బందితో వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఎండపల్లి మండలం అంబారి పేట గ్రామానికి చెందిన మోతే శేఖర్ గొల్లపల్లి మ ండలం బొంకూర్ గ్రామానికి చెందిన బత్తిని కృష్ణారెడ్డి, వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన ముచ్చర్ల నాగరాజు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడగా, వెల్గటూర్ పోలీస్ వారు పరీక్ష నిర్వహించి, వారిని ధర్మపురి మొదటి తరగతి న్యాయమూర్తి ముందు హాజరపరచగా, న్యాయమూర్తి కృష్ణారెడ్డి నాగరాజులకు ఐదు రోజుల జైలు శిక్ష, అలాగే శేఖర్ కు మూడు రోజులు జైలు శిక్ష విధించారు, న్యాయమూర్తి ఆదేశాల మేరకు వారిని జగిత్యాల సబ్ జైలుకు తరలించడం జరిగింది, ఈ సందర్భంగా వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని మద్యం సేవించి వాహనం నడపరాదని సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని ఈ నిర్ణయాన్ని ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపట్ల అవగాహన ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు,

## మొక్కజొన్న రైతులను ఆదుకోకపోతే ఉద్యమం తీవ్రం చేస్తాం : తాటిపర్తి జీవన్ రెడ్డి



**రాయికల్, మే 25 (ప్రజా జ్యోతి)** రాయికల్ పట్టణంలోని రహదారిపై ధర్నా చేస్తున్న రైతులకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి సంఘీభావం తెలిపారు. మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత సురేష్, నాయకులు తాటిపర్తి రాంచంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వరి ధాన్యానికి బదులుగా మొక్కజొన్న, పప్పు దినుసులు పండించాలని రైతులకు సూచించిందన్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ ప్రాంతంలో రైతులు రబీ సీజన్లో పెద్ద ఎత్తున మొక్కజొన్న సాగు చేశారని తెలిపారు. ప్రతి ఎకరానికి సుమారు 40 క్వింటాళ్ల దిగుబడి వస్తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం 25 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పడం అన్యాయమన్నారు. ప్రభుత్వం 25 క్వింటాళ్లకు మాత్రమే మద్దతు ధర చెల్లిస్తుండగా, మిగిలిన ధాన్యాన్ని రైతులు బయట మార్కెట్లో తక్కువ ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మద్దతు ధర క్వింటాలకు రూ. 2400 ఉండగా, బయట మార్కెట్లో రూ. 1600 నుంచి రూ. 1800 మాత్రమే ఇస్తున్నారని, దీనివల్ల రైతులు ఒక్కో ఎకరానికి సుమారు రూ. 9 వేల వరకు నష్టపోతు న్నారని పేర్కొన్నారు. రైతు భరోసా సక్రమంగా అందడం లేదని, గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఎకరానికి రూ. 10 వేల చొప్పున రైతు బంధు ఇచ్చిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ ప్రకటనలో ప్రతి పంటకు బోనస్ ఇస్తామని చెప్పినా ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు. కేసీఆర్ పాలనలో మొక్కజొన్నకు మద్దతు ధర కల్పించి కొనుగోలు చేశారని, ప్రభుత్వం మారగానే విధానాలు మారిపోవడం బాధాకరమన్నారు. రాయికల్ మార్కెట్లో తూకం వేసిన మొక్కజొన్నకు 20 రోజులు గడిచినా కొనుగోలు పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రోహిణి కార్తె ప్రారంభానికి ముందే కొనుగోళ్లు పూర్తయ్యేవని, ఇప్పటి పరిస్థితి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ప్రజాపాలన అంటే ప్రజలను రోడ్లెక్కించడం కాదని, రైతులు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు అధికారులు స్పందించాల్సిన బాధ్యత ఉందన్నారు. రెవెన్యూ అధికారుల చొరవతో ఐదు లారీల ద్వారా ధాన్యం తరలింపు ప్రారంభమైందని, ఈ నెల 31వ తేదీ లోపు పూర్తి కొనుగోళ్లు జరగాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలపై కూడా జీవన్ రెడ్డి విమర్శలు చేశారు. రాష్ట్రంలో పెట్రోల్పై 35 శాతం, డీజిల్పై 28 శాతం పన్ను ఉందని, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో భారం ఎక్కువగా ఉందన్నారు. రైతుల సమస్యలను పక్కనబెట్టి రాజకీయ పార్టీలు పరస్పరం ఆరో పణలు చేసుకుంటున్నాయని విమర్శించారు. ఆటో కార్మికుల పరి స్థితి దయనీయంగా మారిందని, వారికి నెలకు వెయ్యి రూపా యలు ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడిచిపోయాయని అన్నారు. పెరిగిన ఇంధన ధరలతో ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించకపోతే రహదారిపైనే వంటావార్పు కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అధికారులు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, లేకపోతే రైతుల తరఫున తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు వివిధ హోదాల్లో ఉన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల వేగవంతమైన పరిష్కారమే లక్ష్యం : జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల టౌన్, మే 25 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమా ర్ ఐపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మం ది అర్జీదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఫిం ర్యాదుపై న్యాయపరంగా, పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అం దేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలోకి వచ్చే సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్క రించాలని, విచారణలో ఎటువంటి లోపం ఉండ రా దదని సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరి ంత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో సిబ్బంది మర్యాదగా మాట్లాడి వినతులను స్వీకరించాలని, క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించాలని ఎస్పీ స్పష్టం చేశారు.

# బిజెపి, బిఆర్ఎస్ రెండు ఒక్కటే.. పెంచిన ఇంధన ధరలను వెంటనే తగ్గించాలి: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాలలో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తి.. మిగిలింది కూడా కొంటాం!

రూపాయి విలువ పడిపోతున్నా ప్రధాని మోదీకి పట్టింపు లేదు -- మంత్రి అడ్లూరి ఆగ్రహం

కేటీఆర్, హరీష్ రావు, జీవన్ రెడ్డిల మౌనం వెనుక ఆంతర్యమేమిటి?

జగిత్యాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ ధర్నా.. పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్.



**జగిత్యాల టౌన్, మే 25 (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంధన ధరల పెంపునకు వ్యతిరేకంగా భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి తహసీల్ చౌరస్తా వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ముందు బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

**ఎన్నికలు అవ్వగానే ధరల బాదుడు -- కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థ:**

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ ఎన్నికలు పూర్తి కాగానే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి సామాన్యుడిపై తీవ్ర భారం మోపిందని మండిపడ్డారు. విలాసవంతమైన జీవితాలకు దూరంగా ఉండాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపునివ్వడం వెనుక దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందనే నిజం దాగి ఉందన్నారు. అంతర్జాతీయంగా రూపాయి విలువ రోజురోజుకూ పడిపోతున్నా ప్రధాని మోదీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, ఇటీవల హైదరాబాద్ పర్యటనకు వచ్చినప్పుడు కూడా దీనిపై నోరు మెదపకపోవడం



విచారకరమన్నారు.

**బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒక్కటే -- ప్రతిపక్షాల మౌనం ఎందుకు?:**

రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ.. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావుతో పాటు కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డిలు ఇంధన ధరల పెంపుపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు సంచలనం సృష్టించిన 'బండి భగీరథ్' అంశంపై బీఆర్ఎస్ నాయకులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని నిలదీశారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రెండూ ఒక్కటేనని ఈ మౌనమే నిరూపిస్తోందని మంత్రి దుయ్యబట్టారు.

**ధాన్యం కొనుగోళ్లపై కేంద్రానిది నిర్లక్ష్యం -- ఎఫ్‌సీఐ నిర్వాకం:**

జగిత్యాల జిల్లాలో ధాన్యం కొనుగోళ్లపై మంత్రి స్పష్టతనిస్తూ.. జిల్లాలో ఇప్పటివరకు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, మిగిలిన లక్షా 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కూడా పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు రైతుల నుంచి మూడు పంటల వడ్లను విజయవంతంగా కొనుగోలు చేసిందని గుర్తు చేశారు.కానీ కేంద్ర ప్రభుత్వానికి ఇంధన ధరలు పెంచడంపై ఉన్న శ్రద్ధ.. రైతుల ధాన్యం, మక్కల (మొక్కజొన్న) కొనుగోలుపై లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఎఫ్‌సీఐ (ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) మాత్రం రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన బియ్యాన్ని తీసుకోవడానికి ముందుకు రావడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్రం దిగివచ్చి పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని, ఎఫ్‌సీఐ ద్వారా బియ్యం, మక్కలను సేకరించాలని డిమాండ్ చేశారు. ఈ భారీ నిరసన కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, రాష్ట్ర వెలమ సంక్షేమ సంఘం చైర్మన్ జువ్వాడి నర్సింగ రావు, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందయ్య, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి తో పాటు జగిత్యాల జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు: కూలింగ్ గాగుల్స్, వాటర్ ఫ్లాస్క్ పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ

**జగిత్యాల టౌన్, మే 25 (ప్రజాజ్యోతి):** జిల్లాలో పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, నిరంతరం రోడ్లపై విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఆరోగ్య రక్షణ కోసం జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా స్థానిక ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై, ట్రాఫిక్ సిబ్బందికి కూలింగ్ గాగుల్స్ మరియు వాటర్ ఫ్లాస్క్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రస్తుతం జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ సిబ్బంది ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు మరియు జాతీయ రహదారుల వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఎండ తీవ్రతను నిర్లక్ష్యం చేయవద్దని, ప్రజల



సేవలో ముందుండే పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలరని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని, భవిష్యత్తులో కూడా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు కొనసాగుతాయని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## రామాజీపేటలో ఘనంగా మల్లికార్జున స్వామి బోనాల పండుగ



**రాయికల్, మే 25 (ప్రజా జ్యోతి)** రామాజీపేట గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం మల్లికార్జున స్వామికి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.ఒగ్గుడోలు చప్పుళ్లు, ఢమరుక మోతల నడుమ "మల్లన్న" నామస్మరణతో మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులు ఊరేగింపుగా బోనాలను తీసుకువచ్చి స్వామి వారికి నైవేద్యంగా సమర్పించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉదయం స్వామి వారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి, ఆలయం ముందు మల్లన్న పట్నాలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివసత్తులు పూనకాలతో మల్లన్న పట్నాలు నిర్వహించగా భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వాసరి రవి యాదవ్, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కుల మల్లారెడ్డి, వేల్పుల చిన్న నర్సయ్య, వార్డు సభ్యులు గోనె విష్ణు యాదవ్, మర్రి తిరుపతి యాదవ్, ఎట్టం గంగారెడ్డి యాదవ్, గోనె బుచ్చన్న యాదవ్, వేల్పుల స్వామి యాదవ్, బోయిని నరేందర్ యాదవ్, గడ్డం మల్లారెడ్డి యాదవ్, వేణు, మ్యకల రాజేష్, మహేష్, రాజం, కమలాకర్, తిరుపతి, భూమయ్య, యువ యాదవ యూత్ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్




**జగిత్యాల టౌన్, మే 25 (ప్రజాజ్యోతి):** ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అధికా రులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో నమ్మకంతో ప్రజావాణికి వస్తారని పేర్కొన్నారు. అధికా రులు తమ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులపై సానుకూలంగా స్పందించాలని, పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కారానికి చొరవ చూపాలని స్పష్టం చేశారు. కాగా, ఈ సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 76 ఫిర్యాదులు వచ్చా యని, వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.